
శ్రీ సిద్ధరామేశ్వర మహా క్షేత్రము



రచయిత :

డా॥ కుట్టి బాలలింగం

శ్రీ సిద్ధరామేశ్వర మహా క్షేత్రము



రచయిత :

డా॥ కుట్టి బాలలింగం

శ్రీ సిద్ధరామేశ్వర మహాక్షేత్రము

రచయిత : డా॥ కుట్టి బాలలింగం

*

ప్రథమ ముద్రణ : 1979 ఫిబ్రవరి

ప్రతులు : 2000

*

ద్వితీయ ముద్రణ : 2001 జనవరి

ప్రతులు : 1000

*

ప్రతులకు :

శ్రీ సిద్ధరామేశ్వర దేవస్థానము

భిక్కనూర్, (మం.) జి॥ నిజామాబాద్.

*

డా॥ కుట్టిబాలలింగం ఫోన్ : 22216

5-4-50/1 వివేకానంద కాలనీ,

కామారెడ్డి-503 111. జి॥ నిజామాబాద్.

*

ముద్రణ : అనిల్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

సిరిసిల్లా రోడ్, కామారెడ్డి-503 111. ఫోన్ : 22782

*

మూల్యం : రూ॥ 20/-

కృతజ్ఞతలు

శ్రీ సిద్ధరామేశ్వర మహా క్షేత్రము అను ఈ గ్రంధరచనకు ఉపయుక్తమగు విషయము సేకరించుటలో ప్రధానముగ తోడ్పడిన దేవస్థాన మహంతు శ్రీసిద్ధగిరి రాజమౌళిగారికి.

శ్రీ గ్రంథము నామూలాగ్రముగ చూచి పరిష్కరించిన కామారెడ్డి కళాశాల ఆంధ్రోపన్యాసకులు డా॥ కసిరెడ్డి వెంకటరెడ్డి గారికి,

శ్రీ సిద్ధరామేశ్వర మహా క్షేత్ర మహాత్మ్యమును చిన్ని పుస్తకముగ వ్రాసి క్రీ.శ. 1954 వ సం॥న ప్రచురించిన హైదరాబాద్ భూదాన యజ్ఞ సమితి కార్యకర్త శ్రీ కె. కృష్ణశ్రీమూర్తి గారికి,

తందనాన సిద్ధరామేశ్వర మహిమను బుర్రకథను వ్రాసి 1967లో ప్రచురించిన శ్రీ: ముదిగొండ రాజమౌళి గారికి,

ఆ దేవునిపై అప్పుడప్పుడు పద్యములను గేయములను, కీర్తలను అల్లిన కవులందరికిని,

ఈ గ్రంథము యొక్క చివర సుప్రభాతమును, మంగళాష్టకమును ప్రచురింతుకొనుటకు అనుమతించిన అజ్ఞాతకవిగారికి, తదితరులకు.

ఈ క్షేత్రాభివృద్ధికి ఆర్థికముగ తోడ్పడుతున్న మాన్యులైన వదాన్యులకు, ఇంకా ఎందరో మహానుభావులు అందరికిని కృతజ్ఞతలు

తేది: 26-1-2001

భిక్కనూర్.

డా॥ కుట్టి బాలలింగం

ముందుమాట

శ్రీ సిద్ధరామేశ్వర మహాక్షేత్రము అను ఈ గ్రంథమును నేను ఎంతో శ్రమపడి ప్రయాసతో 1979లోనే రచించితిని.అదే సంవత్సరము రెండువేల ప్రతులతో ప్రథమ ముద్రణకు నోచుకున్న ఆ గ్రంథము తేది 19-3-1979 సోమవారము నాడు ఆంధ్రప్రదేశ్ దేవాదాయధర్మా దాయశాఖడిప్యూటీ కమీషనర్ శ్రీ ఎన్. చిట్టిబాబు గారి కరకమలములచే భిక్కనూరు శ్రీ సిద్ధరామేశ్వర మహాక్షేత్రములో ఆవిష్కరింపబడినది. చాలా కాలానికి మళ్లీ ఈ గ్రంథము రచించినందులకు అవిష్కరణ సభలో వక్తలు కొనియాడిరి. దేవస్థానము కమిటీ వారు నన్ను నూతన వస్త్రాలతో సన్మానించిరి.

తొలి ముద్రణ ప్రతులు పూర్తిగా అమ్మకమై పోవుటచే భక్తుల కోరిక మేరకు ఈ ద్వితీయ ముద్రణకు పూనుకొనుట జరిగినది. ఈ సదవకాశమును భక్తులు వినియోగించుకొనగలరని ఆశించుచున్నాను.

ఈ పుస్తకమునకు తమ అమూల్యాభిప్రాయమునందజేసిన డా॥ అయాచితం నటేశ్వరశర్మ గారికి కృతజ్ఞతలు.

ఇట్లు

తేది 28-1-2001
భిక్కనూరు.

డా॥ కుట్టి బాలలింగం
రచయిత

'శిరోమణి'
డా॥ అయాచితం నటేశ్వర శర్మ
రీడర్, సంస్కృతశాఖ
ప్రాచ్యవిద్యాపరిషత్తు ప్రాచ్యకళాశాల,
కామారెడ్డి-503 111.

ఫోన్ : 29231
5-3-48/1/7, విద్యానగర్,
కామారెడ్డి-503 111.

తేది: 12-1-2001

ఆమోదము


స్వాతంత్ర్య సమరయోధులు, వైద్యులు శ్రీ కుట్టి బాలలింగం గారు భిక్కనూరులో జన్మించిన వారు కనుక సహజముగనే ఈ క్షేత్రదైవమగు శ్రీ సిద్ధరామేశ్వరస్వామి వైభమును భక్తితో సులభమగు వచనశైలిలో 'శ్రీ సిద్ధరామేశ్వర క్షేత్రము' అనుపేరుతో 1979 ఫిబ్రవరిలో ఒక పుస్తకమును ప్రకటించిరి. అదే పుస్తకము మరల కొన్ని మార్పు చేర్పులతో ఈ చిన్నపుస్తకముగ నేడు వెలుగులోనికి వచ్చినది. ఈ సందర్భముగ ఒక మంచి పుస్తకమును పాఠకులకు అందించుచున్న రచయితను అభినందించుచున్నాను.

శ్రీ సిద్ధరామేశ్వరుని మహిమను స్తుతించు గ్రంథములు ఎన్నియో పూర్వకవులచే రచింపబడినవి. వానిలో భిక్కనవోలు దోమకొండ సంస్థాన కవుల రచనలు ఎన్నదగినవి. ఈ విషయమును శ్రీ బాలలింగం గారు ఈ గ్రంథములో పేర్కొనియున్నారు. ఇంకను మన కంటికి కనబడని, మన చెవులకు వినబడని కృతులెన్నియున్నవో తెలియదు. అట్టి కృతులను రచించినవారు సుకృతులు.

శ్రీ బాలలింగం గారు ఈ పుస్తకమును భక్త్యావేశముతో రచించినట్లు ఇందులలో కొన్ని వచనపంక్తులు తెలుపుచున్నవి. నిర్మలమైన భక్తితో పూజించువారిని శ్రీ సిద్ధరామేశ్వరస్వామి అక్షయఫలములతో అనుగ్రహించును. స్వామి భక్త వశంకరుడు కదా! కావున శ్రీ స్వామి అపారకరుణ రచయితను, పాఠకులను సర్వదా కాపాడుగాకయని ప్రార్థించుచున్నాను.

విక్రమ-పుష్య-కృష్ణ-తృతీయ
శుక్రవారము

— డా॥ అయాచితం నటేశ్వరశర్మ



డా॥ కుట్టి బాలలింగం గారు

రచయిత

ఈ గ్రంథము

శ్రీ సిద్ధరామేశ్వర స్వామి

పాదపద్మములకు

అంకితము

డా॥ కుట్టి బాలలింగం

రచయిత

శ్రీ సిద్ధరామేశ్వర మహా క్షేత్రము

హిందు దేశము కర్మభూమి, ఏదికర్మభూమియో అదియే పుణ్యభూమి. అట్టి భూమిలో భక్తి, జ్ఞాన కర్మములు మిక్కిలి ప్రాధాన్యము వహించి యున్నవి ఈ సృష్టి ఎప్పుడు పుట్టినదో ఈ భూమియు నప్పుడే పుట్టినది. ఈ భూమి అది భౌతికమునందును, ఆధ్యాత్మికము నందును ఒకప్పుడు జగమేలినది, జగద్గురువు కీర్తిని పొందినది.

అతి ప్రాచనకాలమునుండి ఈ భూమిలో దేవతాలయముగ ప్రసిద్ధిగాంచిన హిమాలయము తన విజ్ఞాన వాహినులను ఈ దేశము నిండ ప్రవహింపజేసినది. తన నిరంతర జలధారలచే యావద్దేశము నెట్లు సశ్యశ్యామలముగ చేసినదో తన ఆధ్యాత్మిక చంద్రికలచే మానవ మేధస్సును వికసింప జేసినది. అనగా దివ్యాలయమైన హియఅయమున తపస్సుచే నిర్జించి ఉషస్సును దర్శించిన దార్శనికులను-మహామునులను-ద్రష్టలను-స్రష్టలను ధర్మ ప్రచార నిమిత్తము పంపించినదన్నమాట. తమ యోగశక్తిచే మాహాద్భుత శక్తులను సాధించిన మహర్షులనెందరనో హిమవంతుడీ దేశమునకు ప్రసాదించినాడు.

పౌరాణికాంశములు

విశ్వశ్రేయస్సును వాంఛించి వేదములు ఉద్భవించినవి. అవిభగవన్ని ర్మితములు. సమస్త జీవ ప్రకృతి రహస్యములు. సూక్ష్మముగ నా గ్రంధములందు. నిక్షిప్త పరచబడినవి. సూక్ష్మాంశము సుబోదకము కానందున వేద సాహిత్యము నాదారముగా స్వీకరించి క్రాంతికారులు, దార్శనికులునైన మహర్షులు ఉదాత్తసాహిత్య నిర్మాణముగావించిరి. చతుర్వేదములు, సమస్తోపనిషత్తులు, సర్వశాస్త్రములు అధ్యయనము చేసిన మహాత్ములు తాము

దర్శించిన విజ్ఞానమును ప్రపంచమునకు ఎఱుక పరచ నిశ్చయించిరి. నిరాండంబరమైన సన్యాసి జీవనము స్వీకరించి భక్తి జ్ఞాన కర్మములయొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయవలయునను సదుద్దేశ్యముతో బయలుదేరిన మహర్షులలో సిద్ధగిరి, రామగిరి మునీంద్రులను ప్రప్రథముగ పేర్కొన వలసియున్నది. వారు సిద్ధ శబ్ద, రామశబ్ద వాచ్యులైనను ఆహిమగిరి నుండి బయలుదేరినందువలన తమ నామాంతరమున "గిరి" శబ్దముంచు కొనిరి అందుకు మహిమాలయమైన హిమాలయము మీద వారికున్న భక్తి శ్రద్ధలే కారణమని చెప్పవలయును.

"ప్రపంచమున ఎప్పుడెప్పుడు ధర్మమునకు హాని జరిగి అధర్మము పెరిగి పోవునో అప్పుడపుడు నన్ను నేనే సృష్టించుకొందు" నని శ్రీ భగవానుడు భగవద్గీతలో చెప్పినాడు. అంతేకాక "శిష్టులను రక్షించుటకు దుష్టులను శిక్షించుటకు ప్రతి యుగములోనూ తాను ప్రాదుర్భవించెదనని సెలవిచ్చినాడు" భగవానుడు జనించుననగా ఆయన అంశజనించును అట్టి అంశ శిష్టులు కరష్ఠులు ఆయిన మహానుభావులలో దివ్యముగ ప్రకాశించును ఆదివతేజస్సు నడిపిన దారిలో తాము నడిచి ఇతరులను నజడిపించుటకు పూనుకొనిన యోగిపుంగవులు సిద్ధగిరి-రామగిరి మునీంద్రులు, ఆలసులను, ఆకర్మణ్యులను ప్రబోధించవలయును. తమ దివ్యజ్ఞానము చేత భక్తి మార్గము యొక్కయు, కర్మజ్ఞానముయొక్కయు మహత్తరమైన ఆవశ్యకతను గూర్చి ప్రజలకు తెలుపవలయును. ఇట్టి సుదృఢమైన నిశ్చయముతో ఆ హిమగిరి నుండి సిద్దగిరి-రామగిరి మునీంద్రులు పయనమై, ఉత్తరభారతమునగల దివ్యక్షేత్రములను దర్శించి, కాశీ విశ్వనాథుని సేవించి దక్షిణభారతాభి ముఖముగ వచ్చిరి. శ్రీ కాళహస్తీశ్వరుని, శ్రీశైల మల్లికార్జునుని నతితో నుతియొనర్చి, పల్లెలను పట్టణములను దర్శించి ధర్మప్రచారముగావించిరి.

ఈ సృష్టి భగవత్సంకల్పము పరమేశ్వరుని దృష్టిలో ఎక్కువ తక్కువలు లేవు. సర్వభూతముల యందలి ఆత్మ ఒక్కటే భౌతిక దృష్టికి హెచ్చు తగ్గులుండును. ఆధ్యాత్మిక దృష్టికి తానెటులో సమస్త విశ్వము నట్టులే కనిపించును. భగవంతుని సృష్టిలోనే వైషమ్యములు లేనప్పుడు మానవదృష్టిలో తారతమ్యములను పాటించుట దైవాజ్ఞను ధిక్కరించుటయే ధర్మమును దైవమును ఎవరు రక్షించురో వారు అట్టి ధర్మముచేతను అట్టి దైవముచేతను రక్షింపబడుదురు.

ఇట్టి బోధనలచే వారు జనజీవనమును జాగరితము చేసిరి. తమ ప్రచార ప్రభోధముల వలన ఆ మహాయోగిపుంహవులకు విశిష్టమైన ప్రాశస్త్యము వచ్చినది.

ఆంధ్రధరామండలములో వారెన్నో ప్రదేశములు పర్యటించి భిక్షపతి ప్రోలున (భిక్కనవోలు) కు వచ్చినారు. ఆ గ్రామనామమే వారి కాశ్చర్యము గొలిపినది. భిక్షపతియనగా శివుడు. ప్రోలు అనగా పట్టణము ఆ పట్టణప్రజలు వారి బోధనల నాలకించివారు గౌరవించినారు. సకల కళలకు నిలయమై ప్రశాంతముగ తనకారుచున్న ఆ ప్రదేశమున ఏదియో మహిమ ఉండవలయునని వారూహించినారు. బోధనలు చేయుచు నగరమంతయు తిరిగి పట్టణము చివరగల యొక పటవృక్షమునకు రాత్రివరకు వారు వచ్చెడివారు. గృహస్థులెందరో వారి పవిత్ర పాదపద్మములచే తమ గృహములను పావనము చేయుమని కోరెడువారు. వారు అతి శాంత చిత్తముతో వారి గౌరవాదరములను మన్నించి సన్యాసులకు గృహ ప్రవేశములు వర్జనీయములని విశదీకరించి చల్లని చెట్లనీడలలో విశ్రమించి ధర్మ ప్రచారముగావించువారు. భిక్షపతి ప్రోలునందలి ప్రజలు వారినిదైవస్వరూపులుగ భావించినారు. వారి బోధనలను శిరసావహించినారు.

తమస్సు విచ్చి, ఉషస్సు ప్రవేశించు ఒకనాటి ప్రభాత సమయమున క్షీరధారలు స్రవించుచుండగా ఒకానొక కపిలగోవు వచ్చినది. వటవృక్షమునకు నాతి దూరమునగల సమున్నత స్థలమునకు వెళ్ళినది. అచట ఒక వల్మీకమున్నది. ఆ పుట్టపైకి ఎక్కితన పాలతో ఆవల్మీకమును సిక్తము చేసినది. క్రిందికి దిగి మోకరిల్లినది. పుట్టచుట్టు ప్రదక్షణము చేసినది. ఆ పిదప పురాభిముఖముగ పరుగెత్తినది.

సిద్దగిరి, రామగిరి, మునీంద్రులు ఈ దృశ్యము చూచినారు. వారి దివ్యదృష్టికేదో గోచరించినది. "మానవ దృష్టికందని మహత్తర రహస్యములు అనేక జన్మల పుణ్యకర్మల ఫలితమున కపిల గోవుతెలిసి కొనినది. పరమేశ్వరుని దృష్టి యెంత విచిత్రమైనది. తన విభూతి, తన స్థావరము పశు పక్ష్యాదులకు కూడ తెలియజేయువాడు. ఆయన దయ ప్రసరించని స్థలమనునది లేదు కదా!" ఆయోగి పుంగవులు అమందానంద కందళిత హృదయారవిందులై ఆ వల్మీకమునకు ప్రదక్షిణులు చేసినారు, నమస్కరించినారు.

ఆ పిదపవారు ఆగోవు ఎవరిదో తెలిసికొనినారు. భక్తి కర్మములను మేళవించి జీవితమును సాగించుచున్న ఒక కర్షక గృహస్థుదా గోవు ఆ గోవు ఈనిన పిదప తన లేగదూడకు పాలిచ్చి పుట్ట దగ్గరకు పరుగెత్తుకొని వచ్చినది. పుట్ట పై పాలు చిలకరించి వెనుకకు మళ్ళినది, ఇది అందరిని ఆశ్చర్యసాగరములో ముంచినది. ఆ గృహస్థు బ్రహ్మణ్యులకీ సంగతి తెలియజేసినాడు దూడ పాలు త్రాగిన పిదప గోవు వల్మీకాభిషేకము చేసివచ్చినను పొతుగు నిండుగ నుండుట మరియు నాశ్చర్యమును గొలిపినది, వారు ప్రతినిత్యము ఆ పాలను పిండి రోగగ్రస్తులకు, బీదలకు దానము చేయమనినారు. ఆ గృహస్థు ప్రతి దినమావిధముగనే చేయుచున్నాడు.

పరమేశ్వరుడు తన కార్యమును పశువు చేత చేయించివనేమి, మనుజునిచే చేయించనవేమ! కావలసినది సమాజకల్యాణముకదా!

ఆ దినమంతయు సిద్దగిరి రామగిరి మునీంద్రులు పరమేశ్వరుని దివ్య సంకల్పమునకు కార్యరూపమిచ్చుటకే ఆ హిమలయ పర్వతము నుండి ఈ భిక్షవతి ప్రోలినకు తాము వచ్చినట్టుగా భావించారు. సజ్జనుల సత్సం కల్పమాత్రముననే కార్యసిద్ధికి అనుకూలమైన మార్గము కనిపించునుకదా!

ఆనాటి రాకానిశా సమయమున ఆ మునీశ్వరుల స్వప్నములలో పరమేశ్వరుడు సాక్షాత్కరించినాడు, ఈ భిక్షపతి ప్రోలులో ఈశ్వరాలయము నిర్మించుటకు కర్ణధారులు కండని వారిని అదేశించినాడు.వేద ప్రామాణ్యాన్ని అతి ప్రాచీన కాలమునుండి కూడా గౌరవించే ఈ దేశములో ఏనాడైతే కాశీ విశ్వనాథుడావిర్భవించినాడో. ఏనాడైతే శ్రీశైల మల్లికార్జునుడుదయించినాడో అనాడే ఈ వల్మీక గర్భమున నున్న శివలింగముద్భవించినది. ఆఇస్వయం భూలింగము ద్వాదాశ జ్యోతిర్లింగములవలె ఇదియనతి పవిత్రమైనది. ఆ పుట్టకు ఎదురుగానున్న మట్టి దిబ్బలో నందీశ్వరుడు నున్నాడు. మీరు ఆలయ నిర్మాణమునకు పూనుకోనుడు మీ కొక తాళపత్ర గ్రంధము నిచ్చుచున్నాను. ఈ గ్రంధమే ఈ నిర్మాణమునకు ధనమును మీకు సమకూర్చగలదు.

స్వప్నముచెదిరినది, పరమశివుడేడీ! జగదీశ్వరుడేడీ! అనిరారమయుడు నిరాకారుడు నిర్గుణుడు నిరంజనుడు సృష్టిస్థితిలయకారుడేడి! అజనతా జనార్ధనుడేడీ! శివకేశవాభేద స్వరూపుడైన అజగన్నాధుడేడీ! అణువణువున వ్యాపించియున్న ఆహాత్ముని చర్మ చక్షువులు దర్శించగలవా! ఆ విశ్వవ్యాప్తిని యెక్కడని వెదుకునది!

తాత్కాలికముగ తమనావేశించిన ఆదివ్య చైతన్యమునుండి ఆ మహర్షులు జాగ్రదవస్థలోకి వచ్చినారు, తమహస్తములందున్న ఆదివ్యతాళ పత్ర గ్రంధమును చూచినారు. పులుకుతగ్రాచులైనారు. ఆనంద బాష్ప కల్పితులైనారు పరమేశ్వర దత్తమైన ఆ గ్రంధమును కనులకద్దుకొనినారు, తలదాల్చినారు. అందున్న దివ్య సాహిత్యమును ఎలుగెత్తి గానము చేసినారు, ఆ గానము జనహృదయములను చూరగొనినది. ప్రజలు గుంపులు గుంపులు వచ్చినారు. పరమపవిత్రమైన ఆ గ్రంథమును దర్శించినారు. ఆ గాన మాధుర్యముచే తన్మయులైనారు, ఆ యోగిపుంవులను ఆ గ్రంథమును పూజించినారు.

సిద్ధగిరి రామగిరి మునీంద్రులు తమకు స్వప్నములో పరమేశ్వరుడు సాక్షాత్కరించిన విషయమును వివరములను చెప్పినారు. తాము న్యాముగ ఆర్జించిన ధనములో మిగిలినది మాత్రమే ఈ దేవాలయ నిర్మాణమునకు ఇవ్వవలయుననివారు ప్రజలు సమ్మితించినారు. వారు గ్రంథమును శిరస్సున ధరించి ఒకరుగానము చేయుచు ముందుకు సాగెడువారు మరొకరు జోలెపట్టి భిక్షమును గ్రహించెడువారు.

జనత కదలినది-జగము-కదలినది-జగదీశ్వరుడు వల్మీకము నుండి బయటపడినాడు-తన దివ్యతేజో విరాజితమైన రూపమున జగమును పునీతము చేసినాడు. నందీశ్వరుడును స్వామి ననుసరించినాడు ఆ ఈశ్వరుని ప్రజలు చూచినారు తమజన్మ సార్ధకమైనదని భావించినారు. "జగదీశ్వరా! శ్రీ సిద్ధరామేశ్వరా! మమ్మకాపాడు మహేశ్వరా" అని నినదించినారు. శత కోటి కంఠముల ఆనినాదము పల్లె పల్లెకు ప్రాకినది, పట్టణములకు పట్టణములే కదలివచ్చునవి. శ్రీ సిద్ధరామేశ్వరుని దర్శించినవి.

సిద్ధగిరి-రామగిరి మునీంద్రులు ఆ ఈశ్వరుడు తమనామములాది యండుండగా విరాజిల్లవలెనని ఆకాంక్షించలేధు వారనానక్తకర్మము గావించినారు. కాని జగతి ఊరుకొనదుకదా! వారి వాక్కువేదవాక్కు. ఆ వాక్కే శివాక్షరమైనది జనహృదయాంకితమైనది. అక్షరమైనది అమరమైనది.

ఎన్నో వేల సంవత్సరముల క్రితమావిర్భవించి వల్మీక నిక్షిప్తమైన ఆ శివలింగము సిద్ధరామగిరులచే ఆలయమును నిర్మించుకొనినది ఆదరణకుకోచుకొనినది. శ్రీ చేతను కాళముచేతమను హస్తిచేతను పూజలందుకొనిన ఈశ్వరునకు భక్తులాలయము నిర్మించిరికదా! భారత భూమిలో భక్తిజ్ఞాన వైరాగ్యమార్గ సంచరితులైన మహర్షుల సంకల్పమాత్రమున ఎన్ని దేవాలయములు వెలయులేదు! ఎంతమంద దీనజనుల కాశ్రయముకాలేదు! ఎందరి రోగములు దూరము చేయలేదు! ఎందరిని విద్యావంతులను చేయులేదు! ఎంత మంది శాస్త్రకోవిదులను తయారుచేయలేదు. అట్టి దేవాలయములు పవిత్ర విద్యాలయమునుటలో అతిశయోక్తిలేదుకదా! శ్రీ సిద్ధగిరి, శ్రీ రామగిరి మహాతప: ఫలితము శ్రీ సిద్ధరామేశ్వరాలయ నిర్మాణము తమ పుట్టుకకు తమ జీవనమునకు సార్ధక్యమునా సాధించుకొనిన మహానీయులను జాతి విస్మరించుకదా! విస్మరించిన జాతికి చరిత్ర ఉండదనునది అక్షరసత్యముకదా!

శ్రీ సిద్ధరామేశ్వర ఆలయ నిర్మాణమునకు సంబంధ్చిన మరియొక ఐతిహ్యమున్నది, సిద్ధగిరి-రామగిరి యోగిపుంగవులు శివలింగమును కనుగొనినారు ఆన్వయంభూలింగమునకు మందిరము నిర్మించ సంకల్పించినారు. అర్ధనిమీలిత నేత్రులై పరమేశ్వరుని ధ్యానించగా అయిన వెంటనే ప్రత్యక్షమైనాడు వారికొక గ్రంధము నిచ్చినాడు. ఆ గ్రంథమే ద్రవ్యము సమగూర్చ గలదని చెప్పినాడు పరమశివుని వాక్యముల నేతలదాల్చి ఆ

మహర్షులు రండు చక్రములబండి నొకదానిని సిద్ధము చేసినారు. దానికి "నాగ బండి" యని నామము, ఆ శకటము పై గ్రంధము నుంచి ప్రార్థనలు చేసినారు బండి గ్రంధమును తీసుకొని శరవేగముగ వెళ్ళినది. పరమేశ్వర ప్రభావమువలన మందిర నిర్మాణమునకు ధనమంతయు ఆ బండియే తెచ్చినది.

ఆ మహాత్ములకు పరమ శివుడు ప్రత్యక్షమై మహిమాన్వితమైన విద్యలు గల తాళపత్ర గ్రంధమునిచ్చి యచ్చటనే లింగరూపధారుడయ్యెనను మరియొక గాధకలదు.

మొత్తము మీద పరమేశ్వర సంకల్పముసాధుపుంగవుల కార్యదీక్ష వలన మందిర నిర్మాణము ఆతిత్వరలో పూర్తియైనది. శ్రీ సిద్ధరామేశ్వర దైవ సందర్శనార్థముభక్తులు వేల కొలదిగ వచ్చెడివారు ఆతిస్వల్పకాలంములో సిద్ధిగిరి రామగిరి మునీంద్రుల కీర్తియు, ఆలయ ప్రభావము దశదిశలలో వ్యాపించినది.

కాని సజ్జనులున్న సమాజములో దుర్జనులు నుండుటవలన సజ్జనుల కప్పుడప్పుడు ఆపదలు కలుగుట సహజము. సత్యము దాగునదికాదు. చివరికి విజయము దానికే లభించును. కాని తాత్కాలికముగ అసత్యము, అన్యాయము గెలుచును. అదియెంత విధిలీల అందమన్నను ఒక్కొక్కసారి మనస్సు ఒప్పదు. సత్య ధర్మదీక్షాపరులు దృఢసంకల్పచిత్తులై, దృఢగాత్రులై వ్యవహరించిన అసత్యమునకు అన్యాయమునకు విజయము లభించదుకదా అనిపించును.
శ్రీ సిద్ధగిరి రామగిరి మునీంద్రుల ఆనానక్తకర్మము రూపుదాల్చి జగద్వ్యాప్తిచెందినది పరమేశ్వరుని లీలలతో బాటు ఈ యోగిపుంగవులకును ఎన్నోమహిమలు అంటగట్టబడినవి. శ్రీ సిద్ధ రామేశ్వర దత్తమైన ఆమహ

గ్రంథమువలన ఆ మహర్షులు పరశువేది విద్యను నేర్చిరనియు, దానితో బంగారమును తయారు చేయుచుండిరనియు, చిలపెంకులను బొగ్గులను తమస్పర్శ మాత్రముననే స్వర్ణముచేయు చుండిరనియు మొదలగు అద్భుతములెన్నో వ్యాపించినవి. అర్థపరచిత్తులైన మానవులు కొందరు ఏ విధముగనైనను ఆగ్రంథమునవహరింప దలపెట్టినారు, వారనేక రకములుగా ఊహలు చేసినారు. ప్రణాళికలు రచించినారు.

సజ్జనుడు నిర్మాణాత్మకమైన కార్యములకు ప్రణాళికలు రచించును. దుర్జనుడు వినాశనాత్మకమైన కార్యములకు ప్రణాళికలు రచించును.

చారిత్రకాంశములు

బిక్కనహోలు పట్టణమును నాడు పరిపాలించు పాలకునికి దుర్బిద్ధి ప్రేరేపించినది. ఆ గ్రంథమెప్పుడు అసాధుపుంగవుల జోలెలోనే ఉండునని తెలిసినది. వారుబ్రతికి యుండగా గ్రంథము నపహరించుట సాధ్యముకాదని ఆ ప్రభువు భావించినాడు. ఆగ్రంథము నందలి సాహిత్యమును తాము వినదలచినామని ఆయోగి పుంగవులకు కబురు పెట్టినాడు. అంతకు పూర్వమే తన దుష్ట ప్రణాళికకు అనువగు ఏర్పట్లు చేయించినాడు ఆ సాధువులు పరమానందమున వచ్చినారు. అపారకుడొక ఏకాంత ప్రదేశమునకు సిద్ధగిరి రామగిరి మునీంద్రుల నాహ్వానించాడు. అంతకు పూర్వమే ఆ రాజు అచ్చట నొక బావిని త్రవ్వించినాడు దాని పై దర్భలు పరపించినాడు. దర్భలపై చిత్రవర్ణ సమిశ్రితమైన కంబళిని పరిపించినాడు. తామూ తనతాబే ఈ దారుతులు ఒక వైపున, మునీంద్రులు మరొకవైపున కూర్చొను ఏర్పటుగావించినాడు, ఆ చుట్టు ప్రక్కల రాజుగారి ఆంతరంగిక జనముప్పది. రాజు యొక్క ఈ దుర్బుద్ధిని వారిలో కొందరేవగించుకొను చున్నారు. కాని విధినిర్ణయము నెదిరించు శక్తి వారి దగ్గర లేక పోయినది. ఆ గ్రంథమందలి కొన్ని భాగములు మునీంద్రులు గానము చేసినారు. భావ మెవ్వరికిని అంతుచిక్కకున్నను గానమా ధుర్యమందరిని పరవశుల జేసినది. కాని రాజుకు మాత్రము గ్రంథముమీదనే దృష్టియున్నది. తానొక పర్యాయము గ్రంథమును చూచెదనని నాడు. మునీంద్రులు సమ్మతించినారు. ఒక సేవకుడు వారి దగ్గరి గ్రంథమును తీసుకొని రాజుగారి కందిచ్చినాడు గ్రంథము నందుకున్నాడే తడువుగా రాజు వికట్టా హాసముచేసి ఆ చిత్రాసనము నుండి తనతాబేదారులతో లేచి వెనుకకు రెండు డుగులు వేసినాడు, ఒక వాపున ఉన్నవారు తొలగిపోవుట వలన మరొక వాపున నున్న ఆ మునీంద్రులు పాతాళ మంతలోతుగల ఆ భావిలోకి పడిపోయినారు. వారి క్రూరకృత్యమునకు కోపోద్రిక్తులై రాజు చేతిలోని గ్రంథమునైపు చూచినారు. అంతే రాజుచేతిలోని గ్రంథము భగ్గున మండుపోయినది.

రాజు చేతులుకాలినవి. రాజు భీతితో అటునిటు పరుగెత్తినాడు. కాని అతని అజ్ఞలను నెరవేర్పడానికి అదివరకే సిద్ధముగ. నున్న సేవకులు బావిని పూడ్చివేసినారు. ఈ వార్తనగతమంతియు కార్చిచ్చులా వ్యాపించినది, ప్రజలకు కోపమువచ్చినది, పలుగులను, పారలను, గునపములను చేతబట్టి రాజ భవనము మీద దాడిచేసినారు అదే సధిమాకి రాజును బలియిచ్చినారు. మిగిలి రాజకుటుంబ మంతియు బిక్కనహోలును వదిలి రామారెడ్డి పేటకు పారిపోయినది. నాటినుండి వారి స్థావరము రామారెడ్డి పేట అయినది, కొన్నాళ్లయిన పిదప రామారెడ్డి పేట నుండి వారు దోమకొండకు తరిలినారు దుర్మార్గుడైన ఒక్క ప్రభువు వలన కలిగిన అరిష్టము వారు గుర్తించినారు. ఆ ప్రభువు మరణానంతరము వచ్చినవారందరు శ్రీ సిద్ధరామేశ్వరుని భక్తులైనారు. ఆలయాభివృద్ధికి అనేక రకములుగా పాటుపడినారు. శ్రీ సిద్ధరామేశ్వరుని అంగరంగ వైభోగములను తాము చేయగలిగిన దంతయు చేసినారు.

శ్రీ సిద్ధగిరి రామగిరి మునీంద్రులు ఏ స్థలమున సజీవ సమాధి చేయబడినారో ఆ స్థలముననే ఒక సమాధి నిర్మింపబడినది. ఈ సమాధి దేవాలయమునకు దాదాపు రెండు మైళ్ళ దూరమున నున్నది. శ్రీ సిద్ధరామేశ్వర దర్శనార్థము వచ్చిన భక్తులందరును ఈ మునీంద్రుల సమాధిని తప్పక దర్శించెదరు. ఒక వేళ దర్శించని పక్షములో చేయబడిన పూడా పురస్కారములు అసంపూర్ణమనియే భావించుటకలదు. శ్రీ సిద్ధరామేశ్వరునికి సంబంధించిన ప్రత్యేక ఉత్సవములు జరుగుటకు పూర్వము ఉత్సవముల ప్రారంభము ఈ సమాధి నుండియే జరుగును.

ఆ మునీంద్రులేమి ఆశించినారు ఏమిజరిగినది. ధనదాహము మానవునిచే

ఎట్టి క్రూర కృత్యములు చేయించునో కదా!

దోపిడీలు చేయించును. దొంగతనములు చేయించును, హత్యలు చేయించును, వర్ణద్వేషములు సృష్టించును, వర్గద్వేషములు కల్పించుచు.

శ్రీ సిద్ధరామేశ్వరాలయము నందలి శివలింగము, నందీశ్వరుడు అతి ప్రాచీనకాలమునకు చెందినవారైనను ఆలయ నిర్మాణము జరిగి దాదాపు 750 సం॥లు కావచ్చును. ఏ సంవత్సరమున ఆలయ నిర్మాణము జరిగెనో ఇతమిత్థముగ నిర్ణయించు ఆధారములులేవు స్వాముల వినాశనమునకు కారకుడైనబిక్కవోలు ప్రభులెవ్వడో తెలియదు. ఆడికల్పనయో వాస్తవమో కూడా నిర్ధారించుటకు సరియైన ఆధారములేవు కాని జనశృతియున్నది. సమాధి యున్నది. సమాధి దర్శించు భక్తులున్నారు, ఈ కథను వేదనతోజెప్పెడు పెద్దలున్నారు.

అసలు బిక్కనవోలు ప్రప్రథము పరిపాలకుడు శ్రీ సిద్ధరామేశ్వర కరుణాకటాక్షములచే లభించిన వాడనియందరు. ఒకనాడు ఆలయప్రాంగణమున శ్రీ సిద్ధరామేశ్వర స్వామిచే రక్షింపబడుచు. నాగసర్పము నీడనకేరుకేరు మనుచున్న ఒక శిశువును యోగిపుంగవులు చూచి అది పరమేశ్వర ప్రసాదమని స్వీకరించి పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించి ఆ పట్టశ్రీమున కధిపతును చేసినారట. ఇదియే సత్యమైన యెడల ఆ ప్రభువు ఈ యోగి పుంగవుల చావునకు కారకుడనుట సత్యదూర మైనవిషయమగునుకదా! పరిపాలికుడు పరమేశ్వర వరప్రసాదితునుటకును, ఎవరో ఒక ప్రభువు వారి చావులకు కారకుడైనాడనుటకు ఎంత మాత్రము చారిత్రికములైన ఆధారములులేవు.

క్రీ॥ శ. 1760 ప్రాంతమున ఈ సంస్థానమును పరిపాలించిన రాజన్న చౌదరి కాలములో రాజధాని బిక్కనవోలు నుండి రామారెడ్డి పేటకు మార్చబడినది ఆ పిదప ఇతని కుమారులు రాజేశ్వర్‌రావు కాలములో రామారెడ్డి పేట నుండి దోమకొండకు మార్చబడినది. బిక్కనవోలు నుండి రామారెడ్డికి రాజధానిని మార్చుటకు సాధువుల మరణము, ప్రజల కోపము కారణమునుటకు ఎంత మాత్రమును వీలులేదు, అదియుగాక ఈ వంశమునకు రాజన్నచౌదరి మూలపురుషుడుకాడు. ఇతనికన్న పూర్వము పదునొకండు మంది రాజులు ఈ పురవరమును పరిపాలించినట్లు ఆదిపూడి ప్రభాకరకవి విరచితమైన కామినేని వంశ చరిత్రను నామాంతరముగల ఉమాపత్యభ్యుదయము వలన తెలియుచున్నది.

ఈ వంశమునకు మూల పురుషుడు కామినేని చౌదరి. అతడు గోల్కొండ కుతుబుషాహిల గౌరవమునకు పాత్రుడై మెతుతుసీమలోని బిక్కనవోలు రాజధానిగా రాజ్యమును పాలించు చుండెను. ఇతని వంశములో వరుసగా ఏడవవాడైన యల్లారెడ్డి సమర్థుడైన పరిపాలకుడు, అతని తమ్ముడైన (రాజా)మల్లారెడ్డి షట్చక్రవర్తి చరిత్రము, శివధర్మోత్తరము, పద్మపురాణము మొదలైన గ్రంధములను రచించినాడు. అతడు క్రీ. శ. 1550 ప్రాంతమునకు చెందినవాడు. ఈ సంవత్సరమును ఆధారముగ స్వీకరించి ఊహించినచో ఈ బిక్కనవోలునకు సూర్యవంశ క్షత్రియుడును, రాచుళ్ళ గోత్రజుడును, కామినేని వంశీయుడునైన కామినేని చౌదరి ఇంచుమించుగా క్రీ. శ. 1250 ప్రాంతమున పరిపాలన బాధ్యతను స్వీకరించెనని చెప్పుటకు వీలున్నది. ఈ కామినేని చౌదరి సిద్ధరామేశ్వర వరప్రసాదుడేమైన పక్షమున ఈ ఆలయము ఇప్పటికి దాదాపు 750 సం॥లు క్రితము నిర్మింపబడినదని నిర్ధారించుట సత్యదూరమైన విషయము కాదు.

మొత్తము మీద బిక్కనవోలు, రామారెడ్డి, దోమకొండలను పరిపాలించిన ప్రభువులు శ్రీ సిద్ధరామేశ్వరుని తమ కులదైవముగా భావించి పుజించినట్లు అనేకాధారములున్నవి, రాజా మల్లారెడ్డి వ్రాసిన షట్చక్రవర్తి చరిత్రము ఆఆశ్వాసముల పద్యకావ్యము. ఈ కావ్యము నవరసాలంకార వివిధశబ్ద చాతురీధ్వని గుణపాకశయ్యలలర వాసికెక్కినది. బిక్కనవోలు పట్టణమున వెలిసిన శ్రీ సిద్ధరామలింగేశ్వరునకది యంకితము చేయబడినది. ఈ మహాకవి విరచితమైన పద్మపురాణమునందు శ్రీ సిద్ధరామేశ్వరుడు మొదలైన దేవతలు కిర్తింపబడినారు.

శ్రీ సిద్ధరామేశ. శీతలాలోకన
సంజాత సమ్మద చంద్రకంబు
శ్రీ వేంకటేశ వక్షో వైజయంతికా
గంధానిల విహార బంధురంబు
భద్రదాయక వీరభద్ర మహోత్సాహ
సాహోబలాక్రాంత పాలితంబు
మైలారిలింగ పూజాలిబ్దనిఖిలార్థ
సంపత్తి సుభిత ప్రజావ్రజంబు
వెలయున భ్రంకషాదీప్ర విపిణిసార
గోపురోపవన తటాక కుంజరాశ్వ
రధభటాది నిరంతరారాతి హృదయ
ఘట్టణంబగు బిక్కనోల్పట్టణంబు

జాటి పాలకులును, ప్రజలను, కవులను శ్రీ సిద్ధరామేశ్వర స్వామి యెడల ఏవిధమైన భక్తి ప్రపత్తులు కలిగియుండిరో ఇంకను కొన్ని కావ్యముల వలన తెలియుచున్నది. క్రీ.శ. 1530-1590 ప్రాంతమున బిక్కనవోలు ప్రభులైన

కామారెడ్డి అస్థానకవి పట్టమెట్ట సోమనాథ సోమయాజి విరచితములైన సూత సంహిత బ్రహోత్తర ఖండములను గ్రంథములు శ్రీ సిద్ధరామేశ్వర స్వామికై అంకితము చేయబడినవి. ఈ గ్రంథములును ప్రభుప్రేరణముననే వ్రాయ బడినని ఆ మహాకవి చెప్పుకొనివాడు.

శ్రీ సిద్ధరామేశ్వరుని కరుణవలననే తనకు కవిత్వము అచ్చినదని కవి మల్లారెడ్డి చెప్పుకొనివాడు. "ఇది శ్రీమద్భిక్కనవోలు పట్టణ ప్రసిద్ధ సరస్తటావలంఛి సాంబ సిద్ధరామేస్వర వరప్రసాద సమాదిత సంస్కృతాంధ్ర బాషాకవితారసపోషణ విశేశతా చమత్కా, గురుభక్తి విహార రాచుల్లగోత్ర పవిత్ర కాచభూపాల పుత్ర బుధజవవిధేయ మల్లారెడ్డి నామధేయ ప్రణీతం బయిన షట్చక్రవర్తి చరిత్రంబను మహాప్రబంధంబు"

నాటి నుండి నేటివరకు శ్రీ సిద్ధరామేశ్వరుని పేర వెలసిన ఎన్నో కృతులింకను అజ్ఞాతముగ నున్నవి.

పంద్రెండవ శతాబ్ద ప్రారంబమున సిద్ధగిరి రామగిరి మునీంద్రులు ఉత్తరభారతము నుండి దక్షిణభారతము ధర్మప్రచార నిమిత్తము ప్రయాణ మగుటకు మరియొక కారణమున్నది. అప్పటికే ఉత్తర భారతమునందలి పెక్కు ప్రదేశములలోను, దక్షిణభారతములోని కొన్ని ప్రదేశములలోను హిందువులదేవాలయములు దోపిడిచేయుబడినవి. కూలగొట్టబడినవి హిందూ జాతి సంస్కృతిని నాశనము చేయుటకు ఘోర యుద్ధములు చేయబడినవి ఆహిందువులైన ఆన్యదేసీయులైన నుహమ్మదీయ రాజులీవిధముగ చేసినారు. వారే కాలములోను ఆన్యమతముల ఎడల సహనభావమును చూపించవలెదు. మతపు పిచ్చితో కత్తిగట్టి నిరంకుశముగ క్రూరముగ మతము మూర్పిడులు గావించినారు. ఈ దేశములోని ఎందరో హిందువులు తమ ఆనైక్యతవలన

పిడికెడంతమంది ఆన్యమతస్థులకు భయపడి తమమతమును జాతిని, సంస్కృతిని మార్చుకొనినారు. అట్టిహీనాతి హీనమైన, నీచమైన, పాశవికమైన దురవస్థనుండి ఈ సమాజమునుద్ధరించివలయునని. ఈజాతి సంస్కృతినని కాపాడవలయునని, ఈ హిందూ మత ధర్మోద్ధరన గావించవల యునని దీక్షా కంకణబద్ధులై బయలుదేరిన మహర్షులు సిద్ధరిగి రామగరి యోగీంద్రులు.

వారు ధర్మ ప్రచారమున ఏకాంతమాత్రమో సఫలీకృతులైనను శ్రీ సిద్ధరామేశ్వర ఆలయ నిర్మాణమున మాత్రతము సంపూర్ణముగ సఫలీకృతులైనారు. ఈ హిందూ జాతి, ఈ మతము ఈ సంస్కృతియున్నంత వరకు వారి నామములకు చ్యుతిలేదు! వారి కీర్తికి క్షతిలేదు.

సామాజికాంశములు

విశాల భావనాభావితమైన హిందూ మతమననది ఒక మతముకాదు ఆదియొక జీవన సంస్కృతి అందు ఛాందసములు కాని పిడివాదములు వైజ్ఞానికమైన శాస్త్ర సమ్మతమై సమస్త విషయములను హిందు సంస్కృతి ఆంగీకరించినది. ఆ సంస్కృతి ఎచ్చటను శాస్త్రీయ సత్యమును త్రోసివేయలేదు. ఈ మతముబోధించిన దివ్యసూత్రములు కొందరనుకొని నటులు జీవనాకాశమున ప్రొద్దుత్రాలు వారికికాదు నిత్యజీవితమునకుపయ క్తమగు అనుష్టాన వేదాంతమునే ఈ మతము ప్రతి పాదించినది ప్రబోధించినది.

అందువలననే నిత్యకర్మాను ష్టానులును, నిత్యాన్నిహోత్తులును, వృత్తి జీవకులను, జ్ఞానులును చివరికి భక్తి మార్గమునే అవలంభించినారు. నిజమునకు కర్మము, జ్ఞానము, భక్తి ముప్పెటగా సాగిపోవు దివ్యమార్గమీ మతము చూపించినది.

ఆకారణముననే ఏకాలమువ ఏవ్వరే వృత్తిని స్వీకరించి యున్నను దైవము దగ్గరకు నిరాటంకముగ వెడలేడువారు. బసవడేవాడో వృత్తి ధర్మమును దృష్టియందుంకొని వర్ణభేదమును పాటించుట తగదనినాడు శ్రీ సిద్ధరామేశ్వరుని సమీపమునకు అన్ని వృత్తులవారు అన్నికాలములందును వచ్చి పూజాపురస్కారాదులోనర్చెడువారు.

తన వ్యవసాయము వలన కలిగిన పంటలో కొంత భాగము కర్షకుడు దైవమునకుసమర్పించును. న్యాయముగ తాను పొందిన లాభములో కొంత భాగము వర్తకుడు స్వామి కర్పించును. ఇదే విధముగ సర్వజనులకును. అనేక వృత్తుల వారికిని శ్రీ సిద్ధరామేరాలయమున ప్రవేశమున్నది. ఎవ్వరేవర్ణమునకు చెందినవారని ఎప్పుడును ఎవ్వరు నచ్చుట అడుగరు. ఈ దివ్య సమన్వయము జాతి సమైక్యతకు శుభసూచకము.

శ్రీ సిద్ధరామేస్వరక్షేత్రమునకు సమీపమున "మాలె" యను ప్రదేశమున్నది. ఈ స్థలమున నీటి బుగ్గ పుట్టినది. దీనిని "కాశీబుగ్గ" అనెదువారు దీని నుండి నీరు ఎల్లప్పుడు పారెడిది. కాని రానురాను నీరు తగ్గిపోయినది. అయిననునేటికిని జలపరీవాహక ప్రదేశముగుర్తించుటకు వీలున్నది. ఎప్పుడును ఇప్పటికిని స్వప్నజలములుండును. పూర్వము దీనికి కాశీబుగ్గయని పేరుపెట్టుటకు ఇది కాశీయందలి గంగాజలము వంటి పవిత్రతను కలిగియుండుటయేయని యుందురు.

ఇక దేవాలయములో ఇంకను వినాయకుడు, దత్తాత్రేయ, కుమారస్వామి, భువనేశ్వరి, వీరభద్ర నవగ్రహ నాగహనుమానుల విగ్రహములున్నవి ఇవియే కాక గ్రామములో నగరేస్వ, సిద్ధరామేశ్వ, వెంకటేశ్వ, ఆనంతస్వామి, వీరభద్రహనుమాన్ మహేదేవ, ఆలయాలున్నవి.

క్షేత్ర మహిమలు

శ్రీ సిద్ధరామేశ్వర క్షేత్రము దీనులకు, పీడితులను, రోగులను, గ్రహబాధితులను ఆదుకొనినది. వారి కష్టములను, గోరములను దూరముచేసినది. ఆలనాడు మకరిబారి బడిన గజేంద్రుని మొరవిని శ్రీ మన్నారాయణుడు మకరిని సంహరించి గజేంద్రుని రక్షించిన విధముగా భక్తుల మొరలాలకించి సిద్ధరామేశ్వరస్వామి వారి బాధలను తొలగించినారు.

బాలగ్రహ పీడ : పూర్వమొక గ్రామమునందలి కర్షక దంపతులకు లేలలేక ఒక పిల్లవాడు కలిగాడు. ఈ బాలునికి పుట్టునకొన్ని రోజులకే కాళ్లు చేతులు పడిపోయినవి. అల్లారు ముద్దుగా పెంచి పెద్దచేసి ఆనందింపచవలెనని యనుకున్న ఆ దంపతులకు దు:ఖమే మిగిలినది. ఒక రోజు రాత్రి ఆదంపతుల స్వప్నములో సిద్ధరామేశ్వరుడు కనిపించినాడు. ఆ బాలుని తన ఆలయమునకు తీసికొనిరండని చెప్పినాడు. ఆ దంపతులు మనస్సులలో ఆశలు చిగురించినవి ఆమరుసటిరోజే బాలునిగైకొని ఆలయమునకు వెళ్ళినారు. ఆలయమునకు ముందు భాగమున కొలది దూరమున నున్న కోనేటిలో స్నానము చేసినారు. గుడి చుట్టు ప్రదక్షిణలు చేసినారు. శ్రీ సిద్ధరామేశ్వర స్వామిని దర్శించి విభూతిని బాలకుని శరీరమునిండ పూసినారు. అక్కడనే ఉండి మూడు రోజున వారు ఆవిధముగా చేసినారు. మూడవనాడు విభూతి పూసిన వెంటనే బాలకుని కాళ్ళు ఆడసాగినవి. ఆదంపతులు మాహదానందమున స్వామికి ఘటాభిషేకములొనర్చి బాలకునికి పట్టిన గ్రహపీడ తొలగినదని భావించి తమ గృహమునకు వెళ్లిపోయిరి. ఇది శ్రీ సిద్ధరామేశ్వరుని మహిమయేయని భావించి నాటి నుండి ఆదైవమును తమ కులదైవముగా భావించి పూజలు చేయసాగినారు.

ఉన్మాది : ఒక గ్రామములోని ఒక యువతునికి ఎందువలననో యేమో హఠాత్తుగా ఉన్మాదము కలిగినది. ఆపిచ్చితో అతడు కనిపించిన వారినల్లా రాళ్ళతో కొట్టెవాడు. మీదపడి రక్కేవాడు. అతడు వస్తున్నాడంటే పిల్లలు హడలిపోయి ఇంట్లోకి పరుగెత్తేవారు రానురాను అతని ఈ ఉన్మాదపు చేష్టలు అదికమగుట వలన ఊరిపెద్దలు ఆలోచించి అతనిని గొల్సులతో బంధించియె సిద్దరామేశ్వరస్వామి ఆలయమునకు తెచ్చినారు. గుడివెనుక ఊఆగమున గల బావి నీటిచే స్నానము చేయించినారు. శరీరమునిండా విభూది ఆలదినారు. అలయ పార్శ్వభాగమున గల భూచక్ర వృక్షపు పత్తిని ఆయువకునికి తినిపించినారు. ఆపిదప పూజలు చేయించినారు. ఆయువకునిచే ఈవిధముగా నిర్భంధముగ వారము రోజులు చేయించినారు. అతనికి స్వస్థత చేకూరినది పరము సాదువుగ మారినాడు శ్రీ సిద్దరామేశ్వరుని కీర్తనలు గానము చేయుచు తననిత్య కృత్యములలో మునిగి పోయినాడు.

పైన చెప్పినవన్నియు ఒకరకమైన మానసిక వ్యాధుల క్రిందికే వచ్చును. హిస్టీరియావంటి వ్యాధులు ఇచ్చటయెక్కువ నయమైనవి. ఇవియేకాక భయంకరమైన కుష్టుమొదలైన శారీరక వ్యాధులు కూడా ఈక్షేత్ర మహిమవలన ఈ సుందర ప్రాకృతిక వాతావరణము వలన నయమైనవి. బాగుపడినవారి ఒక్కొక్కరిగాధ ఒక్కొక్క కథయగును. దేశము నలుమూలల నుండి యాత్రికులిచటికి వచ్చి నెలలతరబడి ఇచ్చట నివసించుదురు. ప్రతి నిత్యముస్వామిని సేవించుదురు.

ఇచ్చట ప్రతిసంవత్సరము పాల్గుణ పౌర్ణమి తరువాత ఆదివారము నుండి అయిదు రోజులు బ్రహ్మాండమైన ఉత్సవములు జరుగును. ఆదివారమునాడు అలంకరించినబండ్లతో వచ్చిన యాత్రికులు భక్తులు ఆలయమునకు బండ్లతో

ప్రదర్శనలు చేయుదురు. సాయంకాలమున అగ్ని గుండాలు నిర్వహింపబడును. దక్షునిచే అవమానింపబడిన సతీదేవి అగ్నికాహుతి అయినది. అదక్షయజ్ఞధ్వంస గాధకు చిహ్నముగ ఈ అగ్నిగుండాలు నిర్వహింపబడును. ఈ గుండములో భక్తులు నిర్భయముగ నడచి పోవుదురు. సోమవారము రథోత్సవము జరుగును. మంగళవారము భజనలు సేవలు జరుగును. ఆపిదప జరుగు ఉత్సవములలో ప్రతిరోజు భజనలు, హరికథలు పురాణకాలక్షేపములు ఉపన్యాసములు జరుగును.

ఇక శ్రావణమాసమున ప్రతిరోజు విశేషములైన భజనలు జరుగును. దూరదూరమునుండి వచ్చిన బృందములతో ఆలయవాతావరణమంతయు పరమ రమణీయముగనుండును.

శ్రీ సిద్దగిరి రామగిరి మునీంద్రులు ఈ ఒక్క ఆలయమునే గాక బిక్కనవోలు పట్టణమున చిన్నవి పెద్దవి దాదాపు నలుబది ఆలయములు నిర్మింపజేసినారు. అన్నియును ఒక్కప్పుడు ఉచ్చస్థితిలోనే యున్నవి. పాలకులు పరభాషామత సంస్కృతి వ్యామోహితులైన కాలములో వీటి ఉన్నత స్థితిదిగజారి పోయినది.

ఇక్కడికి వచ్చిన యాత్రికులకు స్వప్నములో సిద్దరామేశ్వరస్వామి సాక్షాత్కరించి వారికి తరణోపాయ ముపదేశించును. ఆ స్వామి కృపవలన ఎందరో ధర్మరక్షకులుగ దైవభక్తులుగా, దేశభక్తులుగా మారినారు వ్యక్తుల మానసిక వ్యాధులను నయము చేయుటయేగాక వారిని జాతి శ్రేయస్సుకుపయుక్త మగు ఉత్తమకార్యములను చేయుటకు ప్రేరెపించుట విశ్వకల్యాణము కొరికే కథా! ఆస్వామి దయామయుడు ఆయనకరుణా కటాక్షము ప్రసరించిన ప్రదేశమున సత్యము-శివము, సుందరము సర్వకాలములోన ఉండును. కదా!

నతులు - నుతులు

శ్రీ సిద్ధరామేశ్వరుని గూర్చి యెందరో కవులు కవితలు వ్రాసినారు. కావ్యములు వివచించినారు. శతకములు చేసినారు. కీర్తనలు కూర్చినారు. గాయకులు గానముచేసినారు. భక్తులు పరవశించి గలమెత్తి పాటలు పాడినారు. ఒక కవి సంస్కృతమున శ్రీ సిద్ధరామేశ్వర సుప్రభాతమును, ప్రపత్తిని మంగళాష్టకమును విరచించినారు.

శ్రీ సిద్ధరామేశ్వర సుప్రభాతమ్

శ్లో॥ ఉతిష్ఠోత్తిష్ఠ సిద్ధేశ
త్యజప్రాసుజాగృతిం
స్వప్నావస్థానం సుమాధుర్యాం
త్రైలోక్య మంగళం కురు ॥ 1

శ్లో॥ శ్రీ పల్లవారున లసల్లలితాంఘ్రియుగ్మే
బింబాధరారుణ రుచావికసమ్మభాజ్జె
సంపుల్ల కుందసిత నిర్మల చారుహాసే
కైలాసనాథ దయితే తవ సుప్రభాతమ్ 2

శ్లో॥ మంజుస్మిత స్ఫురిత కుందరదాభిరామే
మందేక్షణాప్త ఘనవైభవ భక్తవృందే
మందార కంజవలాక్త సుమాలికాఢ్యే
కైలాసనాథ దయితే తవ సుప్రభాతమ్ 3

శ్లో॥ సౌరభ్య సారస మందర రసానుపాన
మత్తద్విరేఫనివహో నివదైస్స్వకీయైః
తేసుప్రభాతమిన చాత్రలపంతి రమ్యం
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 4

శ్లో॥ కల్యానిశాధ్యయన సుస్వరసామవేద
శిష్యజ్ఞ సారస శుకాః ప్రలపంతిశ్రావ్యం
తేసుప్రభాత మితి సంప్రతి బోధనార్ధం
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 5

శ్లో॥ తచ్చంద్రకాంతమణి సదృశ రాత్రిప్రాథాం
నిష్కాసితారుణ మయూఖ సనాథసూర్యో
ఆయాతి దర్శనమురా ఉదయాద్రిశృంగాత్
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 6

శ్లో॥ స్వామిత్ర తీక్ష్ణకరిణార్క ప్రభావసమర్థా
రాత్రీత్విషారహిత గుథతజం ప్రవిశ్య
త్వద్దివ్యమంగళకథా స్మరతి స్మరత్ర
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 7

శ్లో॥ త్వద్దర్శనావవర తేంద్రియ చిత్తవృత్తి
శీతామలాంశు తవదాతు మశక్తతేందు
త్వద్దివ్య ధావుకవపు స్మరతిష్ఠితినా
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 8

శ్లో॥ త్వత్పల్లవారుణ పదాంబుజ సేవ్యభావో
సుబ్రహ్మచారిభి కృతాగ్నిక్రియావిశిష్టో
ఆగచ్ఛదత్ర హుతభు క్తతవపూజనార్థం
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 9

శ్లో॥ కస్తూరిచందన సితాభవరాది గోశీ
ర్షామోదభూరి హరిచందన గంధవహో
ప్రాప్రోతి సేవితుమ సావనిలోన్మికంతే
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 10

శ్లో॥ మన్దాకినీ విమలతోయ కృతాపవోస్తా
పాదారవింద శివపూజిత వస్తుజాలం
ఆనీతవాన్ ధనదచైత్రరథస్థ పుష్పాన్
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 11

శ్లో॥ మత్పూర్వపుణమితి మంజుసుగంధయుక్తే
వల్లీషు మల్లి కుసుమాదిక సంతిప్రేమ్లా
త్వద్దర్శ నౌత్సుక హృదాపరివీక్షయంతి
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 12

శ్లో॥ వైకుంఠ రాటమర రాట్గణ కాట్స్యయందు
షాణ్మాతురోధి విచరాణి ప్రమాధాస్తవాగ్రే
త్వత్పాదపద్మయుగ అగ్నిహృదోదతిష్టన్
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 13

శ్లో॥ మందాకినీ జలకృతాప్లవ పూతగాత్రా:
ఆనీతనందన వనామల పుష్పవ్రాతా:
ఆత్ర్యాదిసప్తఋషయస్సముపాగతాత్ర
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 14

శ్లో॥ తిష్ఠంతి చారు సరసీరుహ వక్త్రబాలా:
సౌవర్ణ జలపూర్ణ ఘటాన్వితాంగ్య:
వర్ష్మాభిషేక కరణార్ధమమూస్త వాగ్రే
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 15

శ్లో॥ రామాభిరామ కమనీయ సురూపవత్య:
రంభాదిదేవగణికా: శరదేందు వక్త్రాం:
లాస్యాభిలాష సుముఖా: పురతోనటంతి
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 16

శ్లో॥ మంద్రావిపంచి మురజా పటహోజ్యభేరి
వీణానక క్వణవ జాత సునిస్వనేన
కూజంతి రాగసయుతా: స్వరగానయోషా
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 17

శ్లో॥ నిత్యారవింద పదపూజన తత్పరాయే
సంగీత సంగత కలావర నారదాది
గాయంతి హర్షమనసా తలభవ్యలీలా
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 18

శ్లో॥ త్వద్ధర్మకుండసుపవిత్ర పయామలేన
స్నాతాంగ సిద్ధనివహం తవ సేవనార్థం
అయాత్సుపుణ్యా నిఖిలామల నీరపాత్రై:
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 19

శ్లో॥ సంవేగయాన యుత నన్ది ప్రమోదచిత్తో
అగత్యతే చరణసేవక బృందకేన
అజ్ఞాపనాం ప్రతి సువీక్షతి నమ్రశిర్షో
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 20

శ్లో॥ షట్ఛాస్త్రసార నిఖిలాగమ తత్త్వవేత్తా:
సుబ్రాహ్మణ్యా నవయుగ్మ పురాణవిజ్ఞా:
సంధ్యాది కార్యవిహితా నగత వంతనూనం
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 21

శ్లో॥ గంగాపరాప్రియసతీ నిజశీర్షవాహో
ఉగ్రేక్షణోపి హిమశీల సుధాంశుయుక్త
సమ్యక్తకావళి సుషమాముల మందహాస
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 22

శ్లో॥ తత్కాద్రేవేయ పటలేన విభుషితాంగ
నానాసుగంధయుత సమ్రవిలేపనాంగ
దుర్గాసుసాంద్రకుచ కుట్మల కుంకుమాంక
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 23

శ్లో॥ భూతాధినాథ ప్రమథాధిప చారుదేహా
విఘ్నాది రాజకర సారస పూజితాంఘ్రి
శైలాధినాథ నుత శంకర సార్వభౌమ
శ్రీ సిద్ధరామభగవన్ తవసుప్రభాతమ్ 24

శ్రీ సిద్ధరామేశ్వర మంగళాష్టకమ్

శ్లో॥ మదనాగుణ సంఖ్యమనోహరకూ
పతిరస్కృత మంజుల చారుతనో
గిరిరాజ కృతార్చిత పాదయుగ
యశ ఏధిహి సిద్ధప్రతిష్ఠితహా 1

శ్లో॥ నిజభీకర రౌద్ర శరీరయతో
పిశుభావహ కారణ మంగళద
సతతం నిజభక్త హితచరిత
యశ ఏధిహి సిద్ధప్రతిష్ఠితహా 2

శ్లో॥ అనిశామర దుష్కృతరావణ భ
క్తజనాది హృదిస్థితి సద్గుణక
కమలాయత బావుక యుక్తసుదృక్
యశ ఏధిహి సిద్ధప్రతిష్ఠితహా 3

శ్లో॥ పదపుల్ల సరోరుహ గంధవశా
అమలా సితకుంతల భృంగలసత్
పదపద్మయుగాల మందహస
యశ ఏధిహి సిద్ధప్రతిష్టితహా 4

శ్లో॥ చరణారుణ పారస వీరభ్రమా
కులచిత్త నిజస్తన లిప్తముదా
తవపద్యుగ వీక్ష్యనమంతిప్రా:
యశ ఏధిహి సిద్ధప్రతిష్టితహా 5

శ్లో॥ అమరాధిప భూపర మాధవ ని
ర్జరబృంద సువందిత వద్మపద
అరుణారుణ రాగయుతాంఘ్రియుగ
యశ ఏధిహి సిద్ధప్రతిష్టితహా 6

శ్లో॥ సుహిమాంశ్వభిరామ మనోజ్ఞముఖ
కమనీయ హిచార్విమలాకృతి
కరుణాపరిపూరిత దృష్టియుతా
యశ ఏధిహి సిద్ధప్రతిష్టితహా 7

శ్లో॥ సుమనోహర రూప ముఖామహిలా:
నినదంత్యధునా కలనిస్వనితా:
అనురాగయుతాం గిరిజాసు కథాం
యశ ఏధిహి సిద్ధప్రతిష్టితహా 8

నేపథ్యం

స్వేఛ్ఛా స్వాతంత్ర్యాల కోసం ఆనాడు స్వాతంత్ర్య సమర వీరులు చేసిన త్యాగలు బలిదానాలనవల్లన తేది 15 ఆగష్టు 1947 రోజున స్వాతంత్ర్యం లభించినది.

ఆనాడు హైదరాబాద్ రాష్ట్రం నిజాం నిరంకుశపరిపాలనలో వుండేంది. నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోషం భిక్కనూరు స్వాతంత్ర్య సమరయోధులు ఎన్నో త్యాగాలు చేసివారు. త్యాగధనులైన స్వాతంత్ర్య సమరయోధులు ఆ రోజుల్లో ప్రాణాలకు తెగించి పోరాడారు. భిక్కనూరు గ్రామ ప్రజలు ఆనాటి నుండే చైతన్యవంతులు.

హైదరాబాద్ రాష్ట్రం స్వాతంత్ర్యపోరాటములో భిక్కనూరు ప్రముఖ పాత్ర వహించినది ఆరోజులలో గోల్కొండ వార పత్రిక వెలువడు చుండెను. ఈ ప్రాంతము నుండి గోల్కొండ వార పత్రికకు శ్రీ బాలలింగం విలేఖరిగా వుండి వార్తలు పంపుచుండిరి.

గ్రంథాలయోద్యమం నిజాంనిరంకుశ పాలన కొనసాగుతున్న కాలంలో ప్రజలంతా అంధకారములో మ్రగ్గిపోయారు. ప్రజలను చైతన్యవంతులను చేయుటకు భిక్కనూర్‌లో గ్రంథాలయము స్థాపించబడినది. ఈ గ్రంథాలయ మునకు బాలలింగం గారు కార్యదర్శిగా వుండిరి. రాత్రి పాఠశాలలు నడిపిరి. ఖాది వాడుట గురించి ప్రచారము చేయుట, మద్యపానము నిషేధించుట గురించి ప్రచారము చేయుట. స్వాతంత్ర్య పోరాట ఉద్యమము బాలలింగం గారు ముఖ్యపాత్ర వహించి ఉద్యమం తీవ్రత చేసినందులకు డా॥ కుట్టి బాల్‌లింగం గారి ఇల్లు రజాకార్లు నిజాం పోలీసులు దోచినారు. అరెస్టుచేసి జైలుకు పంపినారు. జైలు శిక్ష అనుభవించిరి.

నిజామాబాద్ జైలులో 1948వ సంవత్సరం జనవరి 11వ తేది రాత్రి 8 గంటలకు క్రూరమైన దాడి జరిగినాది. ఈదాడిలో భిక్కనూర్ స్వాతంత్ర్య సమరయోధులతో పాటు బాలలింగం గారు కూడ గాయపడ్డారు.

1948 సెప్టెంబర్ 17వ తేదిన నిజాంపరిపాలన అంతమైంది. నైజాం ప్రాంతం నిజాంపాలన నుండి విముక్తమైంది. భారత రిపబ్లిక్‌లో అంతర్భాగమైంది. నవీన తెలంగాణా ప్రజల స్వేచ్ఛావాయువులను పీల్చుకొంటూ తమ జీవితాలను నిలుపుకొన్నారు.

జైహింద్!

రచయిత పరిచయము



పేరు : డా॥ కుట్టి బాలలింగం

స్వాతంత్ర్య సమరయోధులు

జననీ-జనకులు : కుట్టి భూమమ్మ-బాలరాజయ్య

జన్మస్థలం : భిక్కనూర్ మండలము

జిల్లా: నిజామాబాద్.

పుట్టిన తేది : 12-4-1926

చిరునామా : 5-4-50/1, వివేకానందకాలనీ,

కామారెడ్డి. జి॥ నిజామాబాద్.

(ఆం.ప్ర.)-503 111. ఫోన్ : 22216

విద్యార్హతలు : మెట్రిక్యులేషన్

తెలిసిన ఇతరభాషలు: హిందీ, ఉర్దూ.

వృత్తి : ఆయుర్వేద వైద్యం

ప్రవృత్తి : సామాజిక సేవ

స్వాతంత్రోధ్యమంలో నిర్వహించిన పాత్ర : తేది 8 ఆగష్టు 1942న క్విట్ఇండియా ఉద్యమంలో పాల్గొని మహాత్మగాంధి గారి నాయకత్వ స్ఫూర్తితో స్వాతంత్రోధ్యములో ప్రముఖ పాత్ర వహించి ఉద్యమం తీవ్రత చేసినందులకు వీరి ఇల్లు రజాకార్లు నిజాం పోలీసులు దోచి అరెస్టు చేసి జైలులో పెట్టిరి జైలు శిక్ష అనుభవించిరి.

1972న భారత ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పక్షము నుండి తామ్ర పత్రము ఇచ్చి సన్మానించిరి.

1986న హైదరాబాద్ రాజభవనములో శ్రీ ఆర్. వెంకటరామన్ ఉపరాష్ట్రపతి గారిచే మెమొంటో ఇచ్చి సన్మానించిరి.

15-8-1997న భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల ఉత్సవములో పాల్గొనుటకు భారత ప్రభుత్వ ఆహ్వానము ప్రకారము న్యూ ఢిల్లీలో రాజ్‌పత్ ఊరేగింపులో పాల్గొనబడినది. రాష్ట్రపతి భవనములో రాష్ట్రపతి శ్రీ కె.ఆర్. నారాయణన్ గారిచే సన్మానము జరిగింది. హైదరాబాద్ సంస్థాన విమోచన స్వర్ణజయంతి 24 అక్టోబర్‌న హైదరాబాద్ 1999లో జరిగిన ముగింపు సభలో భారత మాజీ ప్రధాని ఐ.కె. గుజ్రాల్ గారిచే సన్మానించి షీల్డు బహుకరించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధునిగా ఎన్నో సన్మానములు పొందిరి. కామారెడ్డిలో స్వరాజ్య భవనము ట్రస్ట్ స్థాపకులు.

ఆశయములు : దేశ సమగ్రత సమైక్య తల కొరకు నిరంతరం శ్రమించుట. తపించుట దేశభక్తి కన్న మిన్న మరేదిలేదు.

సేవచేస్తున్న సంస్థలు :


అధ్యక్షులు : డివిజన్ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం, కామారెడ్డి.

ఉపాధ్యాక్షులు : జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం, నిజామాబాద్.

ఎక్జిక్యూటివ్ మెంబర్: అఖిల భారత ఆయుర్వేదిక్ కాంగ్రేస్ ధనవంత్రి భవన్, న్యూఢిల్లి -110 026.



రచయిత పరిచయము



పేరు : డా॥ కుట్టీ బాలలింగం

స్వాతంత్ర్య సమరయోధులు

జననీ-జనకులు : కుట్టీ భూమమ్మ-బాలరాజయ్య

జన్మస్థలం : భిక్కనూర్ మండలము

జిల్లా : నిజామాబాద్.

పుట్టిన తేది : 12-4-1926

చిరునామా : 5-4-50/1, వివేకానందకాలనీ,

కామారెడ్డి. జి॥ నిజామాబాద్.

(ఆం:ప్ర.)-503 111. ఫోన్ : 22216

విద్యార్హతలు : మెట్రిక్యులేషన్ తెలిసిన ఇతరభాషలు : హిందీ, ఉర్దూ

వృత్తి : ఆయుర్వేద వైద్యం, ప్రవృత్తి : సామాజిక సేవ